# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 02 జూలై 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 343

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## నిరుద్యోగల పక్షాన జెఎసి ఆందోళన



# రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ

**లోక్‌సభ నుంచి విపక్షం వాకౌట్**

**న్యూఢిల్లీ:** పార్లమెంటు సమావేశాలు ఆరోరోజు సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. నీట్‌పై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు సభ నుండి వాకౌట్ చేశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై బిజెపి నేత అనురాగ్ ఠాకూర్ చర్చను ప్రారంభించడంతో ప్రతిపక్ష సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. ప్రతిపక్ష నేతగా ఎంపికైన రాహుల్ గాంధీకి బిజెపి ఎంపి అభినందనలు తెలిపారు. ఇన్నాళ్లూ రాహుల్ గాంధీ బాధ్యత లేకుండా అధికారంలో కొనసాగారని, ఇప్పుడు ఆయనకు అధికారంతో పాటు బాధ్యత కూడా వహించాల్సి వుంటుందని అన్నారు. ఇప్పుడు మూడోసారి ప్రధాని అయిన మోడీకి పరీక్ష కాదని, ప్రతిపక్షాలకు పరీక్ష అని అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు.

రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

మాట్లాడుతూ..

పార్లమెంటును ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో

దార్శనికత, దిశానిర్దేశర లేదని అన్నారు. పేదలు, దళితులు, మైనారిటీల గురించి ప్రస్తావించలేదని చెప్పారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ భవన్





**రాష్ట్ర అవసరాలతో పాటు..వాణిజ్య ప్రయోజనాలు**

**ఆదాయంతో పాటు..వసతుల కల్పనకు పెద్దపీట**

**పులువురు డెవలపర్స్‌తో చర్చిస్తున్నట్లు సమాచారం**

## గవర్నర్ రాధాకృష్ణన్‌తో సిఎం రేవంత్ భేటీ

**కేబినేట్ విస్తరణ, అసెంబ్లీ సమావేశాలపై ఊహాగానాలు**

**నామినేటెడ్ ఎమ్మెల్సీలపై చర్చించి ఉంటారని టాక్**

2లో





2లో

## ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు

**బెయిల్ పిటిషన్ తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు**

**సుప్రీంను ఆశ్రయించే యోచనలో లాయర్లు**



2లో

## తెలంగాణ ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు

**వైద్యానికి పెద్దపీట వేస్తానని..కార్పోరేట్‌కు దాసోహం**

**సిఎం రేంవత్ తీరుపై మండిపడ్డ బిజెపి నేత ఏలేటి**

# కమిషన్ ముందు సమాధానం ఇవ్వాలి



**అవినీతి కప్పిపుచ్చుకునేందుకే హైకోర్టులో పిటిషన్**

**కెసిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు**

**హైదరాబాద్:** దమ్ముంటే విద్యుత్ విచారణ కమిషన్ ముందుకు వచ్చి సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు కెసిఆర్‌ను డిమాండ్ చేశారు. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌ని రద్దుచేయమంటూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ హైకోర్టు మెట్లు ఎక్కాడని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. దాన్ని తిరస్కరిస్తూ హైకోర్ట్ తీర్మానం ఇచ్చిందని చెప్పారు. కేసీఆర్, నర్సింహారెడ్డి కమిషన్‌కి హాజరు కావాలని ఖచ్చితంగా నిజాలు బయటకు రావాలని అన్నారు. కేసీఆర్ విచారణ జరపమని సవాల్ విసిరి ఇప్పుడు పారిపోయే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బహిరంగంగా తక్కువ ధరకు

దొరుకుతున్నా, ఛత్తీస్‌గఢ్ నుంచి ఎక్కువ ధర పెట్టి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ పైన కూడా ప్రస్తుతం విచారణ జరుగుతుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణలో 2014 తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నో ప్రైవేట్ కంపెనీలు తక్కువ ధరకు విద్యుత్ ఇస్తామన్న మాజీ సీఎం కేసీఆర్ ఒప్పుకోకుండా ఛత్తీస్‌గఢ్ నుంచి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో కూడా అవినీతి జరిగిందని అన్నారు. నిజాలన్నీ జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌లో బయట పడతాయనే కేసీఆర్ భయపుడుతన్నారని విమర్శించారు. తెలంగాణ ఓటర్లకు తెలివి లేదని, ఆంధ్ర ఓటర్లకు తెలివి ఉందని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఓటర్లకు, ఆంధ్ర ఓటర్లకు తెలివి ఉంది కాబట్టే రెండు రాష్ట్రాల్లో రజాకార్ల పాలనను తొలగించి ప్రజా పాలనను ఎంచుకున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని త్వరలో అన్ని సాక్ష్యాలతో ఎలక్షన్ కమిషన్ ముందుకి వెళ్తామని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే..

**సంజయ్ పార్టీ వీడడంతో జగిత్యాలకు శని వదిలింది**

**ఎంగిలిమెతుకుల కోసం సంజయ్ ఎగిరి పోయిండు**

**కవిత సమా అనేకమంది ఆయనను లీడర్ చేసింద్రు**

**జీవన్ రెడ్డి కూడా చేరికలను ఆహ్వానించడం లేదు**

**దమ్ముంటే ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి**

**గతంలో మేము బాజాప్తా పార్టీని విలీనం చేయించాం**

**జగిత్యాల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్**



2లో

## పీయూష్‌గోయల్‌ను ఆహ్వానించిన ఇసెం రేవంత్

**హైదరాబాద్:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను సీఎం రేవంత్ తన నివాసానికి ఆహ్వానించారు. ఈక్రమంలో జూలై 1వ తేదీ సోమవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది.



# మరో ఎనిమిది మంది ఐపీఎస్‌ల బదిలీ


**హైదరాబాద్:** తెలంగాణలో ఎనిమిది మంది ఐపిఎస్ అధికారులు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో ఎనిమిది మంది ఐపీఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వీరిని బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా సుభాశ్ నియమితులయ్యారు. కొత్తగూడెం ఓఎస్టీగా పరితోష్ పంకజ్‌ను, ములుగు ఓఎస్టీగా మహేశ్ బాబా సాహెబ్ ను, గవర్నర్ ఓఎస్టీగా సిరిశెట్టి సంకీర్త్ నియమితులయ్యారు. భద్రాచలం ఏఎస్పీగా అంకిత్ కుమార్‌ను భైంసా ఏఎస్పీగా అవినాష్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డిని, ఏటూరునాగారం ఏఎస్పీగా శివమ్ ఉపాధ్యాయను నియమిస్తూ ఉత్వర్తులు జారీ అయ్యాయి.

# విద్యుత్ బిల్లుల చెల్లింపులో కష్టాలు

**క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపులు నిలిపివేత**

**ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పేల ద్వారా కూడా చెల్లింపులకు నో**

**హైదరాబాద్:** ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఉపయోగించి విద్యుత్ బిల్లులు చెల్లించడం ఇకముందు కుదరదు. ఇలాంటి చెల్లింపులకు విద్యుత్ సంస్థ అనుమతిని నిరాకరించింది. వీటితో ఈ నెల నుంచి విద్యుత్ బిల్లుల చెల్లింపులు చేయడం సాధ్యపడదు. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపుల తరహాలోనే ఆయా యాప్స్ ఈ సేవలనూ నిలిపి వేసారు. ఈ నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తమ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోనే బిల్లుల చెల్లింపులు చేయాలని వినియోగదారులకు సూచించింది. ఆర్‌బీఐ మార్గదర్శకాలను అనుసరించి జులై 1 నుంచి ఆయా చెల్లింపు సంస్థలు విద్యుత్ బిల్లులు చెల్లింపులను నిలిపివేశాయని ఎక్స్ ద్వారా తెలిపింది. ఒక్క దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థే కాదు.. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర డిస్కమ్‌లదీ అదే పరిస్థితి. ఈ క్రమంలో వీటి ద్వారా బిల్లులు చెల్లించాలని ప్రయత్నించినప్పుడు భారత్ బిల్లు పేమెంట్ సిస్టమ్‌కు రిజిస్టర్ కాలేదని చూపిస్తోంది.





దీనివల్ల పెద్ద సంఖ్యలో వినియోగదారులపై ప్రభావం పడనుంది. దీంతో ఆయా విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలోని వినియోగదారులు డిస్కమ్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌ను ఆశ్రయించాల్సిందే. బిల్లు చెల్లింపుల్లో సమర్థత, భద్రతకు పెద్ద పీట వేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. బిల్లు చెల్లింపులన్నీ భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ ద్వారానే జరగాలని నిర్దేశించింది. జులై 1 నుంచి కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. దీనిలో భాగంగా భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌ను బిల్లర్లు ఎనేబుల్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రైవేటు బ్యాంకులకు సంబంధించి హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకులు ఈ పేమెంట్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేసుకోలేదు. దీంతో ఫోన్ పే, క్రెడ్ వంటి కంపెనీలు కస్టమర్ల క్రెడిట్ కార్డుల బిల్లులను ప్రాసెస్ చేయలేవు. దీనివల్ల ఆయా యాప్స్‌లో క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపు వీలు పడదు. ఇప్పుడు విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలోనూ అదే జరిగింది.

# నిరుద్యోగుల పక్షాన జెఎసి ఆందోళన

**హైదరాబాద్:** రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగ జేఏసీ ఉద్యమ నాయకుడు మోతీలాల్ నాయక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయన గాంధీ ఆస్పత్రిలోనూ దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మోతీలాల్ నాయక్ ఆమరణ దీక్షకు మద్దతుగా ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు నిరసన చేపట్టారు. నిరుద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలని ఆర్ట్స్ కాలేజీ ముందు ధర్నాకు దిగారు. గ్రూప్-1 మెయిన్స్ ఎలిజిబిలిటీ 1:100కు పెంచాలి. గ్రూప్-2లో 2000, గ్రూప్-3లో 3000 ఉద్యోగాలు కలపాలి. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలి. నిరుద్యోగుల పక్షాన ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఉస్మానియా విద్యార్థి నేత మోతీలాల్ నాయక్‌కు బీఆర్ఎస్ సహా వివిధ పక్షాలు పెద్ద ఎత్తున మద్దతు ఇస్తున్నాయి. ఆదివారం గాంధీ దవాఖానకు వెళ్లిన ఎమ్మెల్యే హరీశ్‌రావు సహా పలువురు నేతలు మోతీలాల్ నాయక్‌ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ, యువజన నేతలు, ఓయూ ప్రొఫెసర్లు నిరుద్యోగుల ఉద్యమానికి మద్దతుగా నిలుస్తున్నారు.

# ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ ఆశలపై ఢిల్లీ హైకోర్టు నీళ్లు చల్లింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లనూ కోర్టు తిరస్కరించింది. లిక్కర్ స్కాం విచారణలో భాగంగా కవితను ఇప్పటికే ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపి తీర్పు వెలువరిం చారు. ఈడీ, సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకొని కవితకు బెయిల్ ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. ఈ కేసులో ఆమెను మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. జ్యూడీషియల్ కస్టడీలో భాగంగా కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఈడీ, సీబీఐ కేసులో అరెస్టై.. తీహార్ జైల్లో ఉన్న కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన రెండు



బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో కవిత సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ, ఈడీ, సీబీఐ కేసుల్లో మే 6న కవిత బెయిల్ పిటిషన్లను ట్రయల్ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ బెయిల్ నిరాకరించింది. మార్చి 16న లిక్కర్ పాలసీ ఈడీ కేసులో, ఏప్రిల్ 11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్ఏ సెక్షన్-19 ప్రకారం.. కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని, ఆమె రూ.100 కోట్లు చెల్లించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని ఆమె తరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు. ఈ మేరకు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈడీ .. సీబీఐ వాదనలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు కవిత బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.

## తెలంగాణ ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు

హైదరాబాద్ : తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని సీఎం రేవంత్ రెడ్డి దిల్లీలో తాకట్టు పెట్టారని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. వైద్యానికి పెద్దపీట వేస్తామన్న ముఖ్యమంత్రి కార్పొరేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. వరంగల్‌లో కార్పొరేట్ ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభించి.. కార్పొరేట్‌ను ప్రోత్సహిస్తున్నారన్నారు. గాంధీ ఆసుపత్రి వద్ద మీడియాకు ఆంక్షలు విధించడమే ప్రజాపాలనా అని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతపై కనికరం లేకుండా లాఠీఛార్జ్ చేయించడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పటి వరకు భర్తీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే వారి ఇళ్ల ముందు చావు డప్పు కొట్టమన్నారు. ఇప్పుడు భారాస ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ చేర్చుకుంటోంది. మరి ఆ ఎమ్మెల్యేల ఇంటి ముందు ఏ డప్పు కొట్టాలో చెప్పాలని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేద్దామంటే అందుబాటులో ఉండటం లేదు.. సమయం ఇవ్వడం లేదు. పౌర సరఫరాల శాఖ అవినీతిపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పడం లేదు. పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ.. అతిపెద్ద కుంభకోణానికి పాల్పడుతు న్నారు. నీటి పారుదల, పౌర సరఫరాలశాఖలో జరుగుతున్న అవినీతిని ఆధారాలతో సహా త్వరలో బయట పెడతా. అవినీతిని అసెంబ్లీలో ప్రశ్నిస్తా.. మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తా. దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ ఇస్తున్నాం. త్వరలో పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ వేస్తాం. దానం ఒక పార్టీ ఎమ్మెల్యేగా ఉండి.. మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేశారు అని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు.



# గవర్నర్ రాధాకృష్ణన్‌తో సిఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్:** రాష్ట్ర కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ సోమవారం కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సిఎం భేటీ అయ్యారు. రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గతవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి చర్చించారని తెలిసింది. ఐదు నుంచి ఆరుగురు మంత్రులను కేబినెట్ లోకి తీసుకోవడం ఖరారయిందని తెలుస్తోంది. మంత్రి పదవులు వస్తాయని చాలా మంది గత ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్నారు.రేవంత్ రెడ్డి, ఆయన 11 మంది కేబినెట్ కొలీగులు 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రానికి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండొచ్చు.ఇదిలావుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నఅసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లుల గురించి గవర్నర్‌కు వివరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా నామినేటెడ్ ఎంఎల్‌సిల అంశం కూడా చర్చకు వచ్చిందని తెలుస్తోంది. గత మార్చిలో తెలంగాణ హైకోర్టు గవర్నర్ కోటా కింద నామినేట్ అయిన ఎం.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నామినేషన్లను కొట్టేసింది. గవర్నర్ ఉత్తర్వును 2023 సెప్టెంబర్ 19న హైకోర్టు కొట్టేసింది. బిఆర్ఎస్ నాయకులు శ్రవన్ దాసోజు, కె. సత్యనారాయణ నామినేషన్లను తిరస్కరించింది. ఆ తర్వాత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, గవర్నర్ కోటా కింద వారి నామినేషన్లను తిరస్కరించారు. గవర్నర్ ఉత్తర్వులను సవాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు హైకోర్టులో రిట్ పిటీషన్లను దాఖలు చేశారు. గవర్నర్ ఎంఎల్ సిలను నియమించేలా వారు అప్పీలు చేసుకున్నారు. ఈ క్రమంలో సిఎం భేటీలో ఈ అంశాలు కూడా చర్చించి ఉంటారని భావిస్తున్నారు. ప్రధానంగా కేబినేట్ భేటీ, అసెంబ్లీ సమావేశలు, నామినేటెడ్ ఎమ్మెల్సీల అంశాలను చర్చించి ఉంటారని అనుకుంటున్నారు.

## రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో చర్చ సందర్భంగా విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యంగా ఉన్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ప్రతిపక్ష నేత పదవి చాలా బాధ్యతతో కూడుకున్నదని ఆయన పేర్కొన్నారు. అలాంటి పదవిని తొలిసారిగా చేపట్టిన రాహుల్ గాంధీ ఇటువంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. మోదీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం లోక్‌సభలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ నేపథ్యంలో రాహుల్ విమర్శలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేకర్ల సమావేశంలో తీవ్రంగా స్పందించారు. అగ్నివీరుల పథకాన్ని ప్రవేశపెట్టిన బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖండించారు. అగ్నివీరులను వాడుకొని వదిలేసే కార్మికులగా ఆయన అభివర్ణించారన్నారు.

# గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే..

జగిత్యాల: గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాలకు పట్టిన శని పోయిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి

నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డిపారల్లాంటి మీరు వెళ్లలేదు.. ఒక గడ్డిపోచ మాత్రమే కొట్టుకుపోయింది అని ఎమ్మెల్యే సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కవితక్కతో సహా వేలమంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతులకు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే బుద్ది ఇవాళ తెలిసి వచ్చింది. అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా.. మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్‌లోకి వెళ్లిండా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా..? ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం.. ఇయ్యంకుడి బిల్లులు రావాలి.. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు.. జగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హాయాంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది



ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసిందని అన్నారు. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. 2014లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారు. తెలంగాణను నడిపియ్యలేకపోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్ ను పడగొట్టే ప్రయత్నం చేశారు. ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్దంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు.॰÷శివంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె? ఎవరిని రాళ్లతో కొట్టాలే? ఎవరు పిచ్చి కుక్క? ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా? ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్ ను కొట్టాలా? రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలన్నారు. వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివి. ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్ గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్ లోనే చెప్పిండు. పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండు. కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమిటీ ప్రజలు గుర్తించాలని అన్నారు. వాళ్ల పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీ పై విమర్శలు చేశాడు. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచింది. 14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసు? మోదీ కావాలా? వద్దా? అన్నట్లుగా ప్రచారం చేశారు. దీంతో ఐతే ఎన్డీయే, ఇండియా కూటమి లో లేని పార్టీలకు ఇబ్బంది జరిగింది.

ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే కాదు. ఏ కూటమిలో లేని సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, బీఎస్పీ, అకాలీదల్ లకు కూడా ఎదురుదెబ్బ తగిలిందన్నారు. 20 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండు. వాటికి సంబంధించి ప్రజలు నిలదీస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లోనే ముసలం పుడుతుందని రేవంత్ భయపడ్డాడు. అందుకే ఎమ్మెల్యేలను గొర్రెలు, బర్రెల మాదిరిగా డబ్బులు పడేసి కొని తన దొడ్లో

కట్టేసుకుంటున్నాడు. ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకుపోతుండు. జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉంది. జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారు. కుండ పగిలితే పగిలింది. కానీ కుక్క బుద్ది తెలిసిందన్నట్లుగా మీ ఎమ్మెల్యే బుద్ది తెలిసింది' అని కేటీఆర్ మాట్లాడారు.

# భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం

**ఖమ్మం:** మణుగూరు-పినపాక మండలాల సరిహద్దున ఉన్న భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మధిర క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో జెన్కో థర్మల్ డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. పిడుగుపాటు వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో వాటిల్లిన నష్టం వివరాలను అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్కకు బీటీపీఎస్ అధికారులు పలు విషయాలు వివరించారు. అగ్నిప్రమాదం వ్యాప్తి చెందకుండా కేవలం గంటలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అధికారులు తెలిపారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం నుంచి॰÷ర్ ఇంజిన్లు తెప్పించి మంటలను అదుపు చేసినట్లు వివరించారు. అగ్నిప్రమాదాన్ని తనిఖీ చేసేందుకు సోమవారం భోపాల్ నుంచి బీహెచ్ఈఎల్ బృందం రానున్నట్లు చెప్పారు. బీహెచ్ఈఎల్ నిపుణులు పరిశీలన అనంతరం నష్టానికి సంబంధించిన పూర్తి అంచనా వివరాలు రానున్నట్లు డిప్యూటీ సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ అగ్నిప్రమాదంపై సమగ్ర నివేదిక తయారు చేసి అందించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశించారు. పిడుగుపాటుతో బీటీపీఎస్


మొదటి యూనిట్‌కు చెందిన జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మంటలు వ్యాపించాయి. దీంతో ముందస్తుగా మొదటి, రెండో యూనిట్లను షట్‌డౌన్ చేశారు.॰÷ర్ ఇంజిన్లతో మంటలు అదుపు చేయడం సాధ్యం కాకపోవటంతో పెద్దఎత్తున ఫోం కెమికల్ ఉపయోగించారు. బీటీపీఎస్ సిబ్బంది, కార్మికులు, అగ్నిమాపక సిబ్బంది గంటన్నరపాటు శ్రమించి మంటలు అదుపు చేశారు.

ప్రమాద సమయంలో కార్మికులు, ఉద్యోగులు అక్కడ లేకపోవటంతో ప్రాణనష్టం

తప్పింది. జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవటంతో

కోట్ల రూపాయల్లో నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భోపాల్ బృందం పరిశీలన అనంతరం దీనిపై తుది నివేదిక రానుంది.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS





మంగళవారం 02 జూలై 2024

# రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

**లోక్‌సభలో ప్రసంగంపై మండిపడ్డ అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ :**లోక్‌సభలో చర్చ సందర్భంగా విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యంగా ఉన్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ప్రతిపక్ష నేత పదవి చాలా బాధ్యతతో కూడుకున్నదని ఆయన పేర్కొన్నారు. అలాంటి పదవిని తొలిసారిగా చేపట్టిన రాహుల్ గాంధీ ఇటువంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. మోదీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం లోక్‌సభలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ నేపథ్యంలో రాహుల్ విమర్శలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేకర్ల సమావేశంలో తీవ్రంగా స్పందించారు. అగ్నివీరుల పథకాన్ని ప్రవేశపెట్టిన బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖండించారు. అగ్నివీరులను వాడుకొని వదిలేసే కార్మికులుగా ఆయన అభివర్ణించారన్నారు. అలాగే ఈ పథకంలో చేరిన వారిలో.. ఒకరు పెన్షన్ అందుకుంటారు. మరొకరు అందుకోరంటూ ఆయన విమర్శలు చేశారని గుర్తు చేశారు. అంతేకాదు జవాన్ల మధ్య విభజన సృష్టిస్తున్నారంటూ రాహుల్ పేర్కొన్నారని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.



# అల్పాహారం, రాగి జావా, కోడి గుడ్డు పెట్టలేము.





## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్.

## డిఇఓ కు ఏఐటీయూసీ వినతి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 1**

ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, రాగి జావా, కోడి గుడ్డు పెట్టలేమని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం డిఇఓ దుర్గాప్రసాద్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద బలహీన వర్గాల పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, స్కూలు ప్రారంభమై నెల గడుస్తున్న నేటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల బకాయి బిల్లులు, వేతనాలు , చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. అంతేకాకుండా మూలిగే నక్క పై తాటికాయబడ్డ చందంగా అదనంగా రాగి జావా, కోడిగుడ్డు, అల్పాహారం అందించాలని కార్మికుల పైన ఒత్తిడి తీసుకురావటం సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రాంతాల్లో శ్రీ సాయి ట్రస్ట్ ద్వారా పిల్లలకు రాగిజావ పెడుతూ, వండినందుకుగాను ఆ ట్రస్ట్ వారికి ఒక రూపాయి 25 పైసలు చెల్లిస్తున్నారని ఆపరేషన్ ఈ అటువంటి విధానాన్ని కార్మికుల పట్ల అవలంబించాలని గత ప్రభుత్వ హయాం నుండి యూనియన్ ద్వారా పోరాటం చేస్తుంటే నేటికీ ప్రభుత్వం స్పందించకపోగా కార్మికులకు అదనంగా ఆర్థిక భారం మోపే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. కోడిగుడ్డు ధర బహిరంగ మార్కెట్లో 6 రూపాయలు ఉంటే ఐదు రూపాయలకే కోడిగుడ్డు పెట్టమనటం ఎంతవరకు సమంజసం అన్నా రు. అల్పాహారం, రాగిజావకు సంబంధించి అదనంగా 12 రూపాయలు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల

రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలో భాగంగా 10,000 రూపాయల వేతనాన్ని చెల్లించాలని ఇన్సూరెన్స్ యూనిఫారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి .చక్రపాణి, అధ్యక్షురాలు సాయమ్మ నాయకులు పల్లికొండ నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 130 ఫిర్యాదులు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూలై 01**

ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ తరుణ్ చక్రవర్తిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోగికి వైద్యంతో “వైద్యులు” మరో జన్మనిస్తారు.

## జిజిఎచ్ సూపరింటెండెంట్ డా. ప్రతిమ రాజ్.

## ఘనంగా డాక్టర్స్ డే, రక్తదానం చేసిన జూడాలు.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 1**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి వైద్యం అందించడం ద్వారా “వైద్యులు” మరో జన్మనిస్తారని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రతిమ రాజ్ అన్నారు. జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ జూనియర్ డాక్టర్స్(జూడ), ఆసుపత్రి సిబ్బంది తరపున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రతిమ రాజ్ మాట్లాడుతూ, 365 రోజులు వైద్యులు ఒక రోగికి సేవలు అందించడానికి కృషి చేస్తారని, సమయ సందర్భం లేకుండా కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి ఒక రోగి ఆరోగ్యం బాగాలేదు అంటే ముందుగా వైద్యం గురించి ఆలోచిస్తాం అని అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులే స్వయంగా రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. ఇంతకు ముందు దేవుడు వైద్యో నారాయణో హరి అని అనేవాళ్ళు, కానీ రోజులు మారడం వలన రోగికి సహనం తగ్గడం వలన వైద్యులు కొన్ని ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రోగులు వచ్చిన కూడా వైద్యులు 100 శాతం సేవలు అందించడానికి ప్రయత్నం చేస్తారని, రోగులు కొంచం ఓపికతో ఉండాలని ఆమె చెప్పారు. ప్రతి ఒక్క రోగి, వైద్యుల్ని తమ కుటుంబ సభ్యులుగా భావించాలని, కొవిడ్ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలు అందించారని గుర్తు చేశారు.ఈ రోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ఏంటంటే రోగులు ప్రాణాలు రక్షించడమే కాదు అవసరం అయితే మా రక్తం ఇచ్చి మిమ్మల్ని రక్షించడానికి గానూ ఈ రక్త దాన శిబిరం

ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డా. ఇమ్రాన్ అలి, జూడాల స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డా. సురేష్, జిల్లా జనరల్ సెక్రటరీ డా. బేనిట జోన్స్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగుల పట్ల పోలీసుల తీరు ఇదేనా



## పరామర్శకు వెళ్లిన వారిపై లాఠీఛార్జీయా

## గాంధీ ఆసుపత్రి ఘటనపై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్:** తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ హాస్పిటల్ వద్ద నిరుద్యోగ యువకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. నిరుద్యోగ హక్కుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్‌ను పరామర్శించేందుకు వెళితే నిరుద్యోగ యువకులపై లాఠీ ఛార్జ్ చేయడం ఏంటని మండిపడ్డారు. ప్రజాపాలనలో పరామర్శించటం, నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఆక్షేపించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే నిరుద్యోగులను తరుముతూ పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని ఆరోపించారు. అటు నిరుద్యోగ యువకుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్ పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి సహా పలువురు ప్రజా ప్రతినిధులకు కూడా పోలీసులు అడ్డుకున్నారు. మోతీలాల్‌ను కలవకుండా అడ్డుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న పార్టీ నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా వారికి సంఘీభావం తెలుపుతున్న యువకులు, ప్రతిపక్షాల నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ దమననీతికి నిదర్శనం అన్నారు.

ఇప్పటికైనా ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. నిరుద్యోగులు, యువకులు డిమాండ్ చేస్తున్నట్లుగా ఉద్యోగ నోటిఫికేషన్‌లను వెంటనే జారీ చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పక్రియ ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నిరుద్యోగుల డిమాండ్లను పట్టించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# నలుగురు మహిళల ఆత్మహత్యా యత్నం

కుమురంభీం : కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం గజ్జెడలో నలుగురు మహిళలు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. కుటుంబ కలహాల నేపథ్యంలో తల్లీ ముగ్గురు కుమార్తెలు పురుగుల మందు తాగి బలవన్మరణానికి యత్నించారు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు వారిని హుటాహుటిన కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మద్యానికి బానిసైన భర్త వేధింపులు తట్టుకోలేకే తన కూతుళ్లతో కలిసి మహిళ బలవన్మరణానికి ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

# 4న విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

**హైదరాబాద్:** 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రాజశేఖర్ వివరాలు వెల్లడించారు. బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని కోరారు. కేంద్రం నిర్వాకం వలన లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని, ఐఐటి ప్రవేశాల్లో రాజకీయ ప్రమేయం లేకుండా చూడాలని, యూనివర్సిటీల్లో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని, విద్యార్థులు, విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని కోరుతూ బంద్ చేస్తున్నామన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి.

## - మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జులై 1:**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా ఆదేశించారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మెప్మా ఆర్పి ల రివ్యూ మీటింగ్ కి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ప్రభుత్వ సర్వేలు పారదర్శకంగా జరగాలని, సిజినల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు.

మెప్మా మున్సిపల్ కి ఒక కుటుంబం లాంటిది కాబట్టి అందరూ ఆర్పీలు కలిసికట్టుగా పని చేసుకోవాలని అన్నారు. సమస్యలు ఉంటే పిడి దృష్టికి తీసుకెళ్లాలి అని చైర్పర్సన్ అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, మెప్మా పిడి. శ్రీధర్ రెడ్డి, డీఈవో జీవిత, సిఓ. అనసూయ, ఆర్పీలు పాల్గొన్నారు.

# త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఖాయం

**సీతక్కకు హోంమంత్రి పదవి వస్తుందన్న దామోదర**

**హైదరాబాద్,:** సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని రావడంతో పాటు, గవర్నర్ రాధాకృష్ణన్‌కు కలిసి చర్చించడంతో మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు ఊంపదుకున్నాయి. ఇటీవలే హైకమాండ్ వద్ద మంత్రివర్గ విస్తరణపై చర్చించినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో త్వరలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆయన సోమవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురి మంత్రులశాఖలు సైతం మారే అవకాశాలున్నాయన్నారు. సీతక్కకు హోంమంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందన్నారు.



# నటుడు శివాజీ కొత్త సినిమా అనౌన్స్

మిడిల్‌క్లాస్ బయోపిక్ ద్వారా బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను సక్సెస్ ఫుల్‌గా స్టార్ట్ చేశాడు టాలీవుడ్ సీనియర్ నటుడు శివాజీ. అయితే ఈ వెబ్ సిరీస్ తర్వాత మళ్లీ అదే బ్యానర్‌లో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు శివాజీ. ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా కొత్త మూవీ అనౌన్స్ చేసి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. శివాజీ నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ ఎస్‌ఎల్‌ఆర్ సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తే.. లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఎస్‌ఎల్‌ఆర్ అనే వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలిపింది. మరోవైపు వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'కూర్మ నాయకి చిత్రంలో కూడా శివాజీ కీలక పాత్రలో నటించబోతున్నాడు.






# ఇక హిందీలోనూ .. ఆకాశమే నీ హద్దురా..!

మహిళా దర్శకుల్లో సుధా కొంగరకు ప్రత్యేక శైలి ఉంది. ఆమె ఎంచుకునే కథలు, తెరకెక్కించే తీరు విభిన్నం. అందుకు ఆమె తెరకెక్కించిన చిత్రాలే నిదర్శనం. ప్రస్తుతం ఆమె 'సర్ఫిరా' సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. అక్షయ్ కుమార్ హీరోగా నటించిన ఈ చిత్రం సూర్య నటించిన 'ఆకాశం నీ హద్దురా'కు రీమేక్‌గా తెరకెక్కింది. జులై 12న విడుదలకానుంది. అయితే ఈ చిత్రం తర్వాత పైప్‌లైన్లో ఏ చిత్రం ఉందనే విషయాన్ని సుధా ఇప్పటిదాకా వెల్లడించలేదు. సూర్యతో 'పురాణనూరు' అనే చిత్రం చేయనున్నట్లు ఓ ప్రకటన వచ్చింది. అయితే అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే ఆ చిత్రం ఆగిపోయిందనే టాక్ కూడా నడుస్తోంది. కోలీవుడ్ మీడియా వార్తల ప్రకారం సుధా తదుపరి చిత్రం ధనుష్‌తో ఉంటుందని టాక్. ఇప్పటికే ఈ విషయమై సంప్రదింపులు, చర్చలు మొదలైనట్లు సన్నిహిత వర్గాల నుంచి సమాచారం. సూర్యతో చేయాల్సిన కథనే ధనుష్‌తో చే?స అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'సర్ఫిరా' విడుదల తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ధనుష్ ప్రస్తుతం 'రాయన్'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. అలాగే శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'కుబేర' చిత్రంలో నటిస్తున్నారు.

# బచ్చల మల్లి'గా అల్లరి నరేశ్



ఇటీవలే 'ఆ.. ఒక్కటీ అడక్కు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు అల్లరి నరేశ్. ఇప్పుడు 'బచ్చల మల్లి'గా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా నటిస్తున్న ఈ సినిమాని సుబ్బు మంగదేవి తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా, బాలాజీ గుత్తా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అమృత అయ్యర్ కథానాయిక. రావు రమేశ్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఆదివారం అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ఓ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఆ ప్రచార చిత్రంలో నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించారు. ఇంటి ముందు భగవద్గీత వినిపిస్తున్న మైక్ సెట్‌ను విసిరికొట్టడం.. బార్‌లో శత్రువులపై విరుచుకుపడిన తీరు.. ఈ చిత్రంలో ఆయన పాత్ర ఎంత మాస్‌గా కనిపించనుందో తెలియజేస్తున్నాయి. 'ఏయ్ ఎవడి కోసం తగ్గాలి.. ఎందుకు తగ్గాలి' అంటూ ఆఖర్లో నరేశ్ చెప్పిన డైలాగ్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా సెప్టెంబరులో ప్రేక్షకుల ముందుకు రానుంది. అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం తన నుంచి ఓ కొత్త కబురు వినిపించింది. 'ఫ్యామిలీ డ్రామా' అనే చిత్రంతో ఓటీటీ వేదికగా ప్రేక్షకుల్ని మెప్పించిన మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అంటూ చిత్ర నిర్మాతలు విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తిరేకెత్తించేలా ఉంది. దీన్ని బట్టి ఇదొక వైవిధ్యభరితమైన కథతో రూపొందనున్నట్లు అర్థమవుతోంది. అంతేకాదు దీంట్లో నరేశ్ పాత్ర అందర్నీ ఆశ్చర్చపరిచే విధంగా ఉంటుందని తెలిసింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



# అజిత్ తాజా చిత్రం విడాముయర్చి

తమిళ స్టార్ నటుడు అజిత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి'. ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. ఎంత వాడు గాని తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి. ఈ మూవీ నుంచి ఎప్పుడెప్పుడు అప్‌డేట్ వస్తుందా? అజిత్ లుక్ ఎలా ఉంటుందా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ అందిస్తూ మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ ప్రస్తుతం నెట్టింట హల్ చల్ చేస్తోంది. కోలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్, రెజీనా కసాండ్రా, అరవ్ కిజర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాబోతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# కలెకక్షన్లలో దూసుకుపోతున్న కల్కి



4రోజుల్లోనే రూ.555 కోట్ల మార్క్ టచ్

టాలీవుడ్‌తో పాటు వరల్డ్ వైడ్‌గా కల్కి 2898 ఏడీ సత్తా చాటుతుంది. మొదటిరోజు నుంచే కలెక్షన్ల సూనామీ సృష్టిస్తున్న ఈ చిత్రం నాలుగో రోజు కూడా అదే రిపీట్ చేసింది. పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించగా వైజయంతీ మూవీస్ తెరకెక్కించింది. ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో జూన్ 27 గురువారం ప్రేక్షకుల మందుకు వచ్చి మొదటి రోజు నుంచే భారీ వసూళ్లను రాబడుతుంది. ఓపెనింగ్ రోజే రూ.191.50 కోట్లు వసూల్ చేసిన సినిమా మూడు రోజుల్లోనే రూ.415 కోట్లు వసూళ్లను రాబట్టింది. ఇక తాజాగా ఆదివారం కలెక్షన్స్‌ను చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా 4రోజుల్లోనే రూ.555 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి ఐదో సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి- 1, 2, ఆర్‌ఆర్‌ఆర్, సలార్ పేరిటా ఉన్నాయి. విశేషం ఎంటంటే ఇందులో నాలుగు సినిమాలు ప్రభాస్‌వే కావడం విశేషం. మరోవైపు ఈ వారం టికెట్లు రేట్లు తగ్గనుండడంతో మూవీ కలెక్షన్లు మరింత పేరిగే అవకాశం ఉంది. సినిమాలో ప్రభాస్, దీపికా పదుకోణె, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దిశా పటాని, రాజేంద్ర ప్రసాద్, శోభన తదితరులు ముఖ్యపాత్రల్లో నటించగా.. టాలీవుడ్ స్టార్ నటుడు విజయ్ దేవరకొండ అర్జునుడి పాత్రలో మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ఒక యోధుడి పాత్రలో కనిపించాడు. ఇంకా వీళ్లే కాకుండా సీతారామం భామ మృణాల్ ఠాకూర్, మలయాళ నటి అన్నా బెన్, హాస్య నటుడు బ్రహ్మానందం, టాలీవుడ్ దర్శకులు ఆర్జీవీ, రాజమౌళి, జాతి రత్నాలు దర్శకుడు కేవీ అనుదీప్, ఫరియా అబ్దుల్లా, అవసరాల శ్రీనివాస్ తదితరులు ఇందులో నటించారు.



# బుట్ట బొమ్మలో ఎన్నెన్ని కోణాలు

అవును.. బుట్టబొమ్మలో ఎన్నెన్ని కోణాలు...! అందంతో చిరునవ్వుతో ఆశ్చర్యపరచడమే కాదు.. అందంగా కవ్విస్తూ.. ఆనందకర జీవనశైలిని కొనసాగిస్తూ.. ఈ బ్యూటీ ఇంకా ఇంకా అందంగా మారుతోంది. ట్రెండ్ లుక్ తో కిక్కు పెంచడంలోను పూజాని కొట్టేవాళ్లే లేరు!తాజాగా రిలీజైన ఇన్ స్టా వీడియోలో పూజా స్టన్నింగ్ లుక్స్ కి యూత్ ఫిదా అయిపోతున్నారు. బుట్ట బొమ్మలో ఇన్ని కోణాలు దాగున్నాయా? అంటూ అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక క్షణం మిడ్డీలో కనిపించినా, మరుక్షణం చీరలో కవ్వించినా, లేదా డిజైనర్ ఫ్రాకుల్లో మతులు చెడగొట్టినా కొంటె పూజా అందానికి ఫిదా కాని వాళ్లే లేనే లేరు.వీడియోకి వాట్ ఈజ్ లైఫ్ వితవుట్ నాదానియా? అనే సింపుల్ క్యాప్షన్ ఇచ్చిన పూజా ఆశ్చర్యం కలిగించే ఈమోజీలను షేర్ చేసింది. పూజా ఇటీవలి వరుస ఫోటోషూట్ల నుంచి మాషప్ వీడియో ఇదని అర్థమవుతోంది. కొద్దిరోజులుగా అండమాన్ నికోబార్ దీవుల్లో విహరించిన పూజా హెగ్డే అక్కడి నుంచి వరుస ఫోటోషూట్లను షేర్ చేసింది. బీచ్ లో యోగాసనాల ఫోటోలు వైరల్ అయ్యాయి. తదుపరి తమిళ స్టార్ హీరో సూర్య సరసన భారీ పాన్ ఇండియా చిత్రంలో నటించనున్న ఈ భామ దానికి తగ్గట్టుగానే 4 కోట్ల పారితోషికం డిమాండ్ చేసిందని కథనాలొస్తున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్ సరసన దేవా అనే చిత్రంలోను పూజా నటిస్తోంది.